సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో 'హిందీ దివస్'


నృత్యం చేస్తున్న విద్యార్థినులు

గోల్కొండ: మెహిదీపట్నంలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో గురువారం హిందీ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిశ్రా ధాతూ నిగం చైర్మన్ అండ్ మెనేజింగ్ డైరెక్టర్ ఎస్.కె.ఝూ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల్లో హిందీ భాష ఉందని అంతర్జాతీయంగా కూడా గుర్తింపు ఉందన్నారు. హిందీ నేర్చుకున్న వారికి ఉద్యోగాలు తదితర విషయాల్లోనూ అదనపు ప్రయోజనం ఉంటుందన్నారు. విద్యనభ్యసించిన యువతకు ఉపాధి పొందడంలో తమ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కాగా విద్యార్థినులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం


దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

చాంద్రాయణగుట్ట: చాంద్రాయణగుట్ట అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ ఎడ్ల పండరీనాథ్ ఆధ్వర్యంలో చాంద్రాయణగుట్ట చౌరస్తాలో గురువారం రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పండరీనాథ్ మాట్లాడుతూ.. ప్రతిపక్ష నాయకుడి హోదాలో ఉన్న రాహుల్ గాంధీ అమెరికాలో ఇష్టానుసారంగా మాట్లాడడం సరికాదన్నారు. భారత్‌ను వ్యతిరేకిస్తూ అవకాశం దొరికినప్పుడల్లా విషం చిమ్ముతున్న పాకిస్తాన్ మద్దతుదారైన ఇల్హాన్ ఉమర్‌తో రాహుల్ గాంధీ ఎలా సమావేశమవుతారని ప్రశ్నించారు. పరిస్థితులు అనుకూలిస్తే రిజర్వేషన్లు తొలగిస్తామని పేర్కొనడం చాలా బాధాకరమన్నారు. బీజేపీ ఉన్నంత వరకు రిజర్వేషన్లు తొలగించే దమ్ము ధైర్యం ఎవరికి లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు జే నవీన్ యాదవ్, మహేందర్ రెడ్డి, కృష్ణ, గంజి వేణు, జయ, నాగరాజు, రవి, సాయి ప్రసాద్, మధుసూదన్, బాలరాజు, వెంకటేశ్ పాల్గొన్నారు.

బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలి


జాయింట్ కమిషనర్ సునీతకు మెమోరాండం అందజేస్తున్న ఆదిల్ షరీఫ్

అఫ్జల్‌గంజ్: జీహెచ్ఎంసీ ఉద్యోగుల ఎన్నికలు సీక్రెట్ బ్యాలెట్ పేపర్ ద్వారా నిర్వహించాలని జీహెచ్ఎంసీ సహకార్ మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిల్ షరీఫ్ కోరారు. ఈ మేరకు కార్మికశాఖ జాయింట్ కమిషనర్ జి.సునీతకు గురువారం మెమోరాండం అందజేశారు.అనంతరం ఆదిల్‌షరీఫ్ మాట్లాడుతూ.. తమ సహకార్ మజ్దూర్ యూనియన్‌ను గెలిపిస్తే ఉద్యోగులకు హెల్త్‌కార్డులు, ఇండ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, జి.శ్రీనివాస్, మోజస్, మెర్సీ, గాంధీ, కొడారి రాజు, వెంకటేశ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కౌశిక్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి


మాట్లాడుతున్న టీపీసీసీ కమిటీ ఓబీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంటి విక్రమ్ యాదవ్ తదితరులు

సుల్తాన్‌బజార్: శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు మహిళలను కించపరిచేలా ఉన్నాయని వెంటనే క్షమాపణ చెప్పాలని టీపీసీసీ కమిటీ ఓబీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంటి విక్రమ్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం తన కార్యాలయం వద్ద మాట్లాడారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అరికెపూడి గాంధీని స్థానికుడు కాదంటూ విద్వేషాలు రెచ్చగొట్టడం తగదన్నారు. మహిళలను కించపరిచేలా, వారి శక్తి సామర్థ్యాలను తక్కువ చేసేలా ఎమ్మెల్యే గాంధీ ఇంటికి చీర, గాజులు పంపుతాననడం మహిళలను అవమానించడమేనన్నారు. కేటీఆర్ వారి ఎమ్మెల్యేలు నగరంలో చేసిన కబ్జాల నుంచి హైడ్రాను తప్పుదోవ పట్టించేందుకే చేపడుతున్న ఆందోళనలుగా తాము భావిస్తున్నామని పేర్కొన్నారు.

అమరవీరుల స్తూపం వద్ద ఘన నివాళి


కోఠి అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

సుల్తాన్‌బజార్: కోఠి ఆంధ్రాబ్యాంక్ చౌరస్తాలో గల స్వాతంత్ర్య అమరవీరుల స్తూపం వద్ద సీపీఐ జిల్లా కార్యదర్శి ఛాయాదేవి అధ్యక్షతన నాయకులు గురువారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఈటీ నర్సింహ తెలంగాణ సాయుధ పోరాట బుక్‌లెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రజా నాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా, లక్ష్మీనారాయణ, ఉప్పలయ్య, గణేశ్ పాడిన పాటలు ఆలోచింపజేశాయి. సీపీఐ నాయకులు స్టాలిన్, యాదగిరి, చందు నాయక్, శ్రీకాంత్, శ్రీనివాస్, కల్యాణ్, అనిల్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

అలరిస్తున్న నాటక పోటీలు

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో యువకళావాహిని ఆధ్వర్యంలో రెండురోజులుగా రవీంద్రభారతీలో కొనసాగుతున్న డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు నాటక కళాపరిషత్ నాటక పోటీలు ఆకట్టుకుంటున్నాయి. నేటితో పోటీలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఉన్నది ఒక్కటే జీవితం, విముక్తి వంటి నాటక ప్రదర్శనలు ఆహుతులను ఆలోచింపజేశాయి. కార్యక్రమంలో సాంస్కృతిక బంధు సారిపల్లి కొండల్ రావు, టీవీ నటుడు సుబ్బరాయశర్మ, యువ కళావాహిని అధ్యక్షుడు లంకా లక్ష్మీనారాయణతో పాటు పలువురు రంగస్థల నటులు పాల్గొన్నారు.

ఉచిత హోమియో శిబిరం

నాంపల్లి: రెడ్‌హిల్స్‌లోని ఫెడరేషన్ హౌస్‌లో ఎఫ్‌టీసీసీఐ ఆధ్వర్యంలో గురువారం ఉచిత హోమియో శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్ విభాగం డైరెక్టర్ ప్రశాంతి ఐఏఎస్ హాజరై వైరల్ జ్వరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎఫ్‌టీసీసీఐ అధ్యక్షుడు సురేశ్ సింఘాల్, హెల్త్‌కేర్ కమిటీ కన్వీనర్ శేఖర్ అగర్వాల్ పాల్గొన్నారు.

వరద ముంపు బాధితులను ఆదుకోవాలి

సాక్షి, సిటీ బ్యూరో: రాష్ట్రంలోని వరద ముంపు బాధితుల కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 10 వేల కోట్లను తక్షణమే ప్రకటించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.బాల మల్లేశ్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన ధర్నాలో ఆయన మాట్లాడారు.

వర్షాలు వల్ల తీవ నష్టం జరిగిందన్నారు. మేడ్చల్ జిల్లా సీపీఐ ప్రధాన డీజీ సాయిలు గౌడ్ మాట్లాడుతూ ఇండ్లు కూలిపోయిన వారికి డబుల్ బెడ్రూంలు అందేలా చూడాలని కోరారు. జిల్లా నాయకులు దామోదర్ రెడ్డి , ఉమామహేశ్ , దశరథ్, టి.శంకర్, శంకర్రావు, హరినాథ్ ధర్మేంద్ర, యాదయ్య గౌడ్, డీజీ నరేందర్ ప్రసాద్, కే.సహదేవ్,టి. రాములు గౌడ్, పి.నరసింహ, సల్మాన్ బేగ్, కాసోజు మహాలక్ష్మి, నాగజ్యోతి, బొడ్డు పల్లి కృష్ణ, జంగయ్య, వీబీ బాలరాజు, లింగం, స్వరూప, నరేంద్ర చారి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడికి వీడ్కోలు

సిటీ కోర్టులు : నాంపల్లి కోర్టు ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణేశుడిని గురువారం న్యాయవాదులు శోభాయాత్రగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. అంతకు ముందు నిర్వహించిన పూజల్లో నాంపల్లి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, మెంబర్లు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం అన్నదానం చేపట్టారు. అలాగే పలువురు సీనియర్ న్యాయవాదులను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో నాంపల్లి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజావర్ధన్ రెడ్డి, జనరల్ సెక్రెటరి సీవీ శ్రీనాథ్, ఉపాధ్యక్షులు గోకుల్, రామంజనేయులు, జాయింట్ సెక్రెటరీ మామిడాల రమేశ్, మెంబర్లు జి.ఈశ్వర్ కుమార్, శివ కుమార్, మాధవి, కవిత, న్యాయవాదులు జక్కుల లక్ష్మణ్, నాగేందర్, తిరుపతి వర్మ, గంపా వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.


నిమజ్జనంలో పాల్గొన్న నాంపల్లి కోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజావర్ధన్ రెడ్డి, న్యాయవాదులు

గణేశ్ నిమజ్జనానికి భారీ బందోబస్తు

సౌత్ వెస్ట్‌జోన్ డీసీపీ జీ చంద్రమోహన్

జోన్ పరిధిలో 1517 విగ్రహాలు

నిమజ్జనం సాఫీగా జరిగేలా ఏర్పాట్లు

2 వేల మంది సిబ్బంది కేటాయింపు

సీసీ కెమెరాలతో నిరంతర నిఘా


చంద్రమోహన్ (సౌత్ వెస్ట్‌జోన్ డీసీపీ)

అబిడ్స్: గణేశ్ నిమజ్జనానికి భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ జీ చంద్రమోహన్ తెలిపారు. గురువారం తన కార్యాలయంలో ఆయన 'సాక్షి'తో నిమజ్జన ఏర్పాట్లను వివరించారు. జోన్ పరిధిలో 1517 విగ్రహాలను ప్రతిష్ఠించగా దాదాపు 2 వేల మంది పోలీసు సిబ్బందిని నిమజ్జనం కోసం కేటాయించామన్నారు. గణేశ్ నిమజ్జనం, మిలాద్ ఉన్ నబీ వేడుకలు ప్రశాంతంగా జరిగేలా మండప నిర్వాహకులు, కుల, మత పెద్దలు సంఘ సేవకులు, ఇతర పలువురు ప్రముఖులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి పలు సూచనలు, సలహాలు చేస్తున్నామన్నారు.

2 వేల మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు..

జోన్ పరిధిలోని గోషామహల్, ఆసిఫ్‌నగర్, కుల్సుంపురా, గోల్కొండ డివిజన్లలోని అన్ని ప్రాంతాల్లో దాదాపు 2 వేల మంది సిబ్బందితో బందోబస్తు చేపడుతున్నామన్నారు. సమస్యాత్మక, సున్నితమైన ప్రాంతాల్లో అదనపు పోలీసులతో నిఘా పెడుతున్నామని తెలిపారు. ఈ నెల 17న నిమజ్జనం రోజు మంగళవారం ఉదయం నుంచే విగ్రహాలను నిమజ్జనానికి తరలిస్తే నిర్వాహకులు, స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని, రూట్ మ్యాప్ ప్రకారం విగ్రహాలను తరలించేలా ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

24 భారీ క్రేన్ల ఏర్పాటు..

జోన్ పరిధిలోని పోలీస్‌స్టేషన్ ప్రాంతాల్లో నిమజ్జనం కోసం 24 భారీ క్రేన్లను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. భారీ విగ్రహాలను క్రేన్ల ద్వారా వాహనాల్లోకి ఎక్కిస్తామన్నారు. పలు కీలక ప్రాంతాల్లో ఎన్‌సీసీతో పాటు వివిధ విభాగాల్లోని వలంటీర్ల సేవలను కూడా వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. వాహనాలు త్వరగా వెళ్లేలా భక్తులు, నిర్వాహకులకు వలంటీర్లు పలు సూచనలు చేస్తారని వివరించారు.

పబ్లిక్ అనౌన్స్‌మెంట్..

నిమజ్జనంలో వాహనాలు సాఫీగా వెళ్లేందుకు ప్రధాన చౌరస్తాల్లో పబ్లిక్ అనౌన్స్‌మెంట్ సిస్టంను ఏర్పాటు చేస్తున్నట్లు డీసీపీ చంద్రమోహన్ తెలిపారు. మైకుల ద్వారా భక్తులు, స్థానికులకు పలు సూచనలు చేస్తామన్నారు.

రౌడీషీటర్లకు హెచ్చరికలు..

అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిల్లోని క్రిమినల్, ఇతర రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎస్ఐలు వారి కదలికలపై నిఘా పెట్టారని పేర్కొన్నారు. ఇప్పటికే 18 మంది క్రిమినల్ రౌడీషీటర్లతో పాటు 200 పైగా ఉన్న ఇతర రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చామని తెలిపారు. శాంతిభ భద్రతలకు ఎవరైనా భంగం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

గోల్కొండ ఏరియా ఆసుపత్రిలో అన్ని రకాల సేవలు


డాక్టర్ పీవీ నర్సింహారావు

గోల్కొండ: గోల్కొండ ఏరియా ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పీవీ నర్సింహారావు అన్నారు. ఔట్ పేషెంట్ల సంఖ్య పెరుగుతుందని, ఇన్‌పేషంట్ విభాగంలో రోజుకు 30 వరకు చేరుతున్నారని తెలిపారు. ప్రసవాల సంఖ్య కూడా 150 వరకు ఉంటుందని పేర్కొన్నారు. ఆసుపత్రిలో డెర్మటాలజీ, చిన్న పిల్లల విభాగం కూడా ఉందని తెలిపారు. ఆసుపత్రిలో రోజుకు 15 మందికి డయాలసిస్ చేస్తున్నామని అలాగే అన్ని రకాల రోగ నిర్ధారణ పరీక్షలు, సర్జన్, ఫిజీషియన్ సేవలు, ఈసీజీ, ఎక్స్‌రే సేవలు కూడా అందిస్తున్నామన్నారు.

అతిథి అధ్యాపక పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నాంపల్లి: నాంపల్లిలోని ఇందిరాప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి అతిథి అధ్యాపకుల (అవర్లీ బేసిస్)లో నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్ర ముఖర్జీ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, గణితం సబ్జెక్టుల్లో ఖాళీలు ఉన్నాయని తెలిపారు. పీజీలో జనరల్ అభ్యర్థులకు 55 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం మార్కులు ఉండాలని, నెట్, స్లెట్, సెట్ లేకుంటే పీజీ అభ్యర్థులను ఎంపిక చేస్తారని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 18న ఉదయం 11 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఇందిరాప్రియదర్శిని మహిళా డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు.

బీసీ కమిషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు



చాంద్రాయణగుట్ట: తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన నిరంజన్‌కు తెలంగాణ బడుగు, బలహీన వర్గాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సత్యనారాయణ ఆయన కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

నిరుపేద విద్యార్థులను ఆదుకోవాలి


చిన్నారులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దీంపాకర్ పాల్

చార్మినార్: నిరుపేద విద్యార్థులను ఆదుకోవాలని తెలంగాణ బెంగాలి సమితి అధ్యక్షుడు దీపాంకర్ పాల్ అన్నారు. దూద్‌బౌలిలోని ఆశ్రిత గర్ల్స్ హోం విద్యార్థులకు గురువారం దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న దసరా పండుగ నేపథ్యంలో దుస్తులు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

సీపీకి స్వాగతం పలికిన డీసీపీ కాంతిలాల్ పాటిల్



చార్మినార్: గణేశ్ నవరాత్రులను పురస్కరించుకుని గురువారం నిర్వహించిన పోలీసు ఉన్నతాధికారుల సమీక్షా సమావేశానికి హాజరైన నగర సీపీ సీవీ ఆనంద్‌కు దక్షిణ తూర్పు మండలం డీసీపీ కాంతిలాల్ సుభాష్ పాటిల్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం దక్షిణ తూర్పు మండలం, తూర్పు మండలం డీసీపీల పరిధిలోని పోలీసు అధికారులతో సీపీ సమావేశం నిర్వహించి పలు సూచనలు, సలహాలు చేశారు.

సనాతన ధర్మంపై అవగాహన కల్పించాలి

అబిడ్స్: చిన్నారులకు సనాతన ధర్మంపై అవగాహన కల్పించాలని ఎస్ఎస్‌కే సమాజ్ కార్యనిర్వాహక అధ్యక్షుడు నగరి లక్ష్మీ నారాయణ అన్నారు. సమాజ్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో చిన్నారులకు గురువారం వ్యాస రచన పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ ఆయన మాట్లాడుతూ.. ఆర్యసమాజ్ వ్యవస్థాపకుడు దయానంద్ సరస్వతి మహారాజ్ రచించిన సత్యార్థ్ ప్రకాశ్ పుస్తకాన్ని పఠిస్తే ఎన్నో విషయాలు తెలుస్తాయన్నారు.

గణేశ్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి


పూజల్లో డీసీపీ క్రాంతిలాల్ పాటిల్, ఏసీపీ వెంకన్న నాయక్


పూజల్లో ఇన్‌స్పెక్టర్ వెంకటరామయ్య

చార్మినార్: గణేశ్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి చేశామని దక్షిణ తూర్పు మండలం డీసీపీ క్రాంతిలాల్ పాటిల్ అన్నారు. అంబేడ్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో వినాయకుడికి ఏసీపీ వెంకన్న నాయక్‌తో కలిసి గురువారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 17న పాతబస్తీ నుంచి ట్యాంక్‌బండ్ వరకు నిర్వహించే ప్రధాన నిమజ్జనోత్సవ ఊరేగింపునకు కూడా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సైదాబాద్ ఏసీపీ వెంకన్న నాయక్, సౌత్ ఈస్ట్ జోన్ సీసీ రాజీవ్ కిరణ్‌తో పాటు నిర్వాహకులు పిల్లి గణేశ్, సుధాకర్, ప్రసాద్, దినేశ్, టోనీ, నరేందర్, సీతారాం పాల్గొన్నారు.

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

సంతోష్‌నగర్: గణేశ్ నవరాత్రులను ప్రశాంతంగా జరుపుకోవాలని ఐ.ఎస్.సదన్ ఇన్‌స్పెక్టర్ వెంకటరామయ్య సూచించారు. స్టేషన్ పరిధిలోని మండపాలను గురువారం సందర్శించి నిర్వాహకులకు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్టేషన్ పరిధిలో 128 మండపాలను ఏర్పాటు చేశారన్నారు.

ఆకట్టుకున్న కూచిపూడి ప్రదర్శనలు



ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

గన్‌ఫౌండ్రీ: ప్రపంచ కూచిపూడి దినోత్సవాన్ని పురస్కరించుకుని రవీంద్రభారతీలో శారద కళాక్షేత్రం, భావన కూచిపూడి నృత్య అకాడమీల ఆధ్వర్యంలో గురువారం నాట్యారాధన పేరిట నిర్వహించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రముఖ నృత్య గురువు భావన శిష్యురాలు ఆరాధ్య ప్రియదర్శినిరెడ్డి ఆరగ్రేటం కూచిపూడి నాట్య ప్రదర్శనలు అలరించాయి. అదేవిధంగా సంస్థకు చెందిన చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నాట్య గురువులు పవన్‌కుమార్, సాంబశివరావు, శివకుమార్, ప్రొఫెసర్ గాయత్రి శ్రీరామ్‌వేణు, మౌనికా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యాచకుడి మృతి


ఆశ్రీ నాయుడు (ఫైల్)

సంతోష్‌నగర్: చికిత్స పొందుతూ యాచకుడు మృతి చెందాడు. సంతోష్‌నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం ప్రాంతానికి చెందిన ఆశ్రీ నాయుడు (60) ఈ నెల 5.30 గంటలకు సంతోష్‌నగర్ పిసల్‌బండ రాయల్ ఎన్‌ఫీల్డ్ షోరూం వద్ద నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తు తెలియని బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కాలు విరిగిపోవడంతో పోలీసులు చికిత్స కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఈ నెల 11న మృతి చెందినట్లు తెలిపారు. ఆశ్రీనాయుడు సంతోష్‌నగర్ పరిసర ప్రాంతాల్లో భిక్షాటన చేస్తుండేవాడని, సంబంధీకులు ఎవరైనా ఉంటే పోలీసులను సంప్రదించాలని వారు సూచించారు.


బేగంబజార్‌లో పూజలు చేసిన బీఆర్ఎస్ నేత ఆల పురుషోత్తమ్‌రావు, ఎస్ఐ.లక్ష్మయ్య


గౌలిపురాలో పూజలు చేస్తున్న నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి


గౌలిగూడలో ఎమ్మెల్యే రాజాసింగ్‌ను గజమాలతో సత్కరిస్తున్న అభినవ్‌గౌడ్, వైష్ణవ్ గౌడ్


లాల్‌దర్వాజ మోడ్ పూజల్లో దక్షిణ మండలం డీసీపీ స్నేహ మెహ్రా, శశాంక్ తివారీ తదితరులు

గణనాథుడికి పూజలు.. అన్నదానాలు

గణేశ్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు గురువారం గణనాథుడికి పూజలు నిర్వహించారు. పలుచోట్ల లంబోదరుడిని వివిధ రూపాల్లో అలంకరించగా, మరికొన్ని చోట్ల లడ్డూలను వేలం వేయగా పలువురు పోటీపడి దక్కించుకున్నారు. అలాగే అన్నదానాలు చేపట్టగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. – అబిడ్స్, చార్మినార్, మెహదీపట్నం, జోన్ల బృందం


అబిడ్స్‌లో కాంగ్రెస్ నాయకులు మమత గుప్తా, సంతోష్‌గుప్తా..


పురానాపూల్ కార్వాన్ ఏవీఎస్‌లో లడ్డూను దక్కించుకున్న ఐత కిశోర్‌కుమార్, సదానందం, శ్రీనివాస్‌గుప్తా, గుండా సురేష్, యాదగిరి, గోవింద్, భాస్కర్ తదితరులు


ఛత్రి చౌరస్తాలో అర్జున్‌లాల్ యాదవ్, లడ్డు యాదవ్.


పూజల్లో టీజీ బసవ కేంద్రం అధ్యక్షుడు డాక్టర్ నాగ్‌నాథ్ మాశెట్టి తదితరులు


కార్వాన్‌లో గణపతి మండపం వద్ద కాంగ్రెస్ నాయకుడు కురాకుల కృష్ణకు సన్మానం


గోల్కొండ మోహల్లా గంజ్‌లో నాగన్న, శ్రీకాంత్‌చారి..


దూద్‌బౌలిలోని పోచమ్మ ఆలయంలో...


ఆసిఫ్‌నగర్ గుడిమల్కాపూర్ నారాయణ స్కూల్‌లో ..


మహేశ్‌నగర్‌లో అసోసియేషన్ ప్రతినిధులు..